

‘ప్రత్యేక’త కనిపించేనా..?

- ప్రత్యేకాధికారులుగా వివిధ శాఖల అధికారులు
- వారిశాఖతోపాటు గ్రామపంచాయతీ పనులు నిర్వహణ ● ఇంటిపన్నుల వసూళ్ల భారం
- వేసవిలో నీటిఎద్దడి తీరేనా ● త్వరలో ఎంపీ ఎన్నికలు



ఎల్కపల్లిలో బావి చుట్టూ నిలిచి ఉన్న మురుగు నీరు

బెజ్జూరు, ఫిబ్రవరి 17: గ్రామపంచాయతీల్లో సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రత్యేక అధికారుల పాలన ప్రారంభమైంది. ప్రత్యేక పాలనలో నాన్‌గెజిటెడ్ అధికారులను జాబితా నుంచి తొలగించారు. గెజిటెడ్ అధికారులు సరిపడా లేకపోవడంతో ఒక్కో అధికారికి రెండు, మూడు గ్రామ పంచాయతీలకు బాధ్యతలు అప్పగించారు. కొన్ని మండలాల్లో నాలుగైదు పంచాయతీలు కూడా అప్పగించారు. జిల్లాలో 335 గ్రామపంచాయతీల్లో ప్రత్యేక అధికారులను నియమించారు.

ఒక అధికారి.. నాలుగైదు బాధ్యతలు..

ప్రభుత్వ ఉద్యోగులు అదనపుబాధ్యతలు నిర్వ హించడం మామూలే. సిబ్బంది కొరత, నియామ కాల్లో జాప్యం వల్ల ఇలాంటివి జరుగుతుంటాయి. కానీ ఒక అధికారి నాలుగు, ఐదు బాధ్యతలు నిర్వహించడం మాత్రం కష్టసాధ్యమే. దీనికితోడు పార్లమెంటు ఎన్నికల గడువు సమీపిస్తుండ టంతో ఎన్నికల నిర్వహణలో ఆయా మండలాల ఎంపీడీవోలు, తహసీల్దార్లు, ఇతర గెజిటెడ్ అధికారులకు భాగస్వామ్యం తప్పనిసరి కానుంది. గెజిటెడ్ హోదాలో ఇప్పటికే సొంతశాఖలో చేయాల్సిన విధుల తోపాటు అదనంగా మరో మూడు నాలుగు పంచాయతీలకు ప్రత్యేక అధికారులుగా బాధ్యతలు కట్ట బెట్టడంతో పనిభారం పెరుగుతోందని కొందరు అధికారులు వాపోతున్నారు.

ఫోన్‌లోనే సూచనలు..

ప్రతిపల్లెను పరిశుభ్రంగా ఉంచాలనే సంకల్పంతో ప్రభుత్వం ఈనెల 7నుంచి 15వరకు ప్రత్యేక పారి శుధ్య కార్యక్రమాలకు శ్రీకారం చుట్టింది. ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఒక్కో ప్రత్యేక అధికారికి మూడు, నాలుగు పంచాయతీలకు బాధ్యతలు అప్ప గించడంతో పర్యవేక్షణ కరువై గ్రామాల్లో పారిశుధ్య హడావిడి కనిపించలేదు. ప్రతీ రోజు అన్నిగ్రామాలను సందర్శించడం సాధ్యం కాకపోవ డంతో ప్రత్యే క అధికారులు ఫోన్‌లోనే పంచాయతీ కార్య దర్శికి, సిబ్బందికి సూచనలు చేస్తున్నారు.

బాధ్యతలు ఎక్కువగా ఉండటంతో గ్రామాల్లో ప్రత్యక్ష పర్య వేక్షణ మాత్రం వారంలో ఒకటి రెండు రోజులకు మించి సాధ్యం కాదని ఓ అధికారి పేర్కొన్నారు. దీంతో వారికి భారం తప్పడం లేదు. ఒకవైపు వారి శాఖలను చూస్తూనే అదనంగా గ్రామపంచాయతీ బాధ్యతలను పర్యవేక్షిస్తూ పంచాయతీల పరిధి లోని పల్లెల్లో వీధి దీపాల నిర్వహణ, ఇంటి పన్ను లు వసూళ్లు, పరిశుభ్రత వంటి కార్యక్రమాలను చేపట్టడం వీలు కాలేనిస్థితిలో ఉన్నామంటూ ప్రత్యే కాధికారులు పేర్కొంటున్నారు.



బెజ్జూర్ గ్రామపంచాయతీ కార్యాలయం

ప్రత్యేక అధికారులకు పరీక్షే..

జనవరి నెల తో సర్పంచ్‌ల పదవీకాలం ముగియ డంతో రాష్ట్రవ్యాప్తంగా ఇతర విభాగాల అధికారు లకు ప్రత్యేక అధికారులుగా గ్రామపంచాయతీ బాధ్యతలను ప్రభుత్వం అప్పగించింది. గ్రామాల స్వచ్ఛతకు మొదటి ప్రాధాన్య తను ఇస్తూ వారం రోజుల పాటు పలు ప్రత్యేక పనులకు శ్రీకారం చుట్టింది. ఈకార్యక్రమాల్లో ప్రజా ప్రతినిధులు, ప్రజలు, యువత, ఎస్‌హెచ్‌జీ గ్రూపులను భాగస్వామ్యు ల ను చేయాల్సి ఉంటుంది. అయితే పార్ల మెంటు ఎన్నికల తర్వాత గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం ఆలోచనచేసి అప్పటివరకు పల్లెపాలన బాధ్యతలు ప్రత్యేక అధికారు లకు అప్పజెప్పింది. దీంతో సొంత శాఖలోని పనులతోపాటు పల్లెల్లో పనులు చేయడం ప్రత్యేక అధికారులకు పరీక్షా కాలంగా మారింది. ప్రస్తుతం మరో 40 రోజుల్లో ఆర్థిక సంవత్సరం ముగియనుండటంతో ఇంటి పన్నుల వసూళ్లతోపాటు వేసవి కాలం సమీపిస్తుండటంతో తాగునీటి ఎద్దడి, పచ్చదనం పరిశుభ్రత, పంచాయతీల నిర్వహణ, ట్రాక్టర్ల కిస్తీల చెల్లింపులు వంటి వాటిని భారంగానే మోయాల్సిన పరిస్థితి నెలకొంది.

ప్రజా సంక్షేమమే పోలీసుల ప్రధాన ధ్యేయం



భరోసా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎస్పీ సురేష్‌కుమార్

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 17: చిన్నారుల, మహిళలు, ప్రజల సంక్షేమమే పోలీసు ధ్యేయమని ఎస్పీ సురేష్‌కుమార్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలో డీజీపీ, ఉమెన్‌సేఫ్టీ వింగ్ ఆధ్వ ర్యంలో ఆసిఫాబాద్‌లో భరోసా సెంటర్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ మహిళల భద్రతకు భరోసానిస్తూ భరోసా సెంటర్ సేవలు అందిస్తుందన్నారు. భరోసాసెంటర్ ద్వారా వివిధ పోలీసుస్టేషన్‌లలో నమోదైన పోక్సో, అత్యాచారకేసులలో కౌన్సెలింగ్ నిర్వహించి సీడబ్ల్యూసీ ద్వారా బాధిత మహిళలకు షెల్టర్ కల్పిస్తామన్నారు. మహిళలు, యువతులు, బాలికలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ సదయ్య, సీఐలు రాణాప్రతాప్, రమేష్, సతీష్, ఎస్సై రాజ్యలక్ష్మి, రాజేష్, షీటీం ఇన్‌చార్జిలు సునీత, శ్రీనివాస్, భరోసా సెంటర్ సిబ్బంది, షీ టీం సిబ్బంది పాల్గొన్నారు.

మహిళలు స్వయం ఉపాధితో ఆర్థికంగా ఎదగాలి..

తిర్యాణి: మహిళలు స్వయం ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని ఎస్పీ సురేష్ కుమార్ అన్నారు. శనివారం తిర్యాణి మండలం మాణిక్యాపూర్, గడలపల్లిలో పోలీసుశాఖ, వసుధ స్వచ్ఛంద సేవాసంస్థ సహకారంతో ఉచిత టైలరింగ్ శిక్షణ తరగతుల కార్యక్రమాన్ని ప్రారంభించి మాట్లాడారు. మహిళలు స్వయం ఉపాధి పొందేందుకు ఉచిత కుట్టుమిషన్ శిక్షణకేంద్రం ఎంతగానో దోహదపడుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. అనంతరం కుట్టుశిక్షణ పూర్తి చేసుకున్న 31మంది మహిళలకు సర్టిఫికేట్లు అందజేశారు. కార్యక్రమంలో ఏఎస్పీ అచ్చేశ్వర్‌రావు, డీఎస్పీ సదయ్య, వసుధ స్వచ్ఛందసంస్థ కోఆర్డినేటర్ ఉమ, సీఐ చిట్టిబాబు, ఎస్సైరమేష్, గుణవంతరావు, మోతీరాం పాల్గొన్నారు.

కవ్వాలీ కార్యక్రమ పోస్టర్ల విడుదల

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 17: జిల్లాకేంద్రంలోని అంబేద్కర్‌చౌక్ వద్ద ఆదివారం జెండాగూడలో నిర్వహించే కవ్వాలీ కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను జైభీంకమిటీ సభ్యులు, కులసంఘం నాయకులు, జైభీం సేనాకమిటీ సభ్యులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆయాసంఘాల నాయకులు సుధాకర్, దీపక్, కృష్ణాజీ, హోక్టు, పెంటయ్య, సాంబయ్య, చరణ్, రమేష్, అశోక్, శ్రీకాంత్, ప్రమోద్, భరత్, అజిత్, ఆత్మారావు, భీంరావు, శ్రీకాంత్, భీంరావు, అనీల్, రాజ్‌కుమార్, గౌతమ్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లహుజీ సాల్వే జయంతి



లహుజీ సాల్వే చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న దళితులు

జైనూర్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో లహుజీ సాల్వే జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా క్రాంతివీరుడు లహుజీసాల్వే చిత్రపటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం లహుజీ సాల్వే జీవన చరిత్రపై పలువురులు ఉపన్యసించారు. కార్యక్రమంలో దళిత నాయకులు పుల్లారె సోపాన్‌రావ్, పుల్లారె దిలీప్, పుల్లారె విజయ్, మువాలె దత్త, తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ఎడ్ల పందెం పోటీలు

కౌటాల, ఫిబ్రవరి 17: మండలంలోని మొగడ్‌దగడ్ గ్రామంలో ఛత్రపతి శివాజీ మహరాజ్ సమితి ఆధ్వర్యంలో ఈనెల 21నుంచి ఆరురోజుల పాటు ఎడ్ల పందెం పోటీలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆసక్తిగల వారు తమ పేర్లను నమోదు చేసుకోవాలన్నారు.

స్థలం ఆక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలి

వాంకిడి, ఫిబ్రవరి 17: మండలకేంద్రంలోని ప్రభుత్వ ఉన్నతపాఠశాల స్థలం అక్రమణకు గురికాకుండా చర్యలు తీసుకోవాలని శనివారం స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రజలు కార్యదర్శి శివకుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉన్నత పాఠశాల స్థలంలో మురికి కాలువ నిర్మాణానికి 6ఫీట్ల స్థలాన్ని వదిలి వేశామన్నారు. ఈ స్థలాన్ని పాఠశాలకు ఆనుకొని ఉన్న కొందరు ఆక్రమించి ప్రహరీ నిర్మించుకుంటున్నారన్నారు. పనులు నిలిపివేసేలా చర్యలు తీసుకోవాలి లేనిపక్షంలో ఆందోళన చేస్తామన్నారు. కార్యక్రమంలో జయరాం, సుచిత్, దాదాజీ, పవన్‌సాయి, వినోద్, సదాశివ్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ధ్యాన మందిర వార్షికోత్సవం

జైనూర్, ఫిబ్రవరి 17: మండలంలోని భూసిమెట్ట క్యాంప్‌లో శనివారం సద్గురు పూలాజీబాబా 17వ ధ్యానమందిర వార్షికోత్సవం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా భక్తులువేలాదిగా తరలివచ్చి బాబా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం 10నిమిషాలపాటు భక్తులు ధ్యానమార్గంలో నిమగ్నమయ్యారు. ఈ సందర్భంగా భగవాన్ బందుకె మాట్లాడుతూ పూలాజీబాబా ఆచరించిన శాంతిమార్గాన్ని అందరు అనుసరించాలన్నారు. ధ్యానం, చిన్నారులను విద్యపై దృష్టిసారించాలని కోరారు. కార్యక్రమంలో భక్తులు గిరె సుదాం, శాంరావ్ పోతుండె, బాలరాజ్, భక్తులు పాల్గొన్నారు.



ధ్యాన మందిరంలో పూజలు చేస్తున్న భక్తులు

అధికారులు ఈవీఎంలపై అవగాహన కలిగి ఉండాలి

- అదనపు కలెక్టర్ దీపక్ తివారి



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ దీపక్ తివారి

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 17: పార్లమెంట్ ఎన్నికలు జరుగనున్న నేపథ్యంలో సెక్టోరల్ అధికారులు, ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలపై అవగాహన కలిగి ఉండాలని అదనపుకలెక్టర్ తివారి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపుకలెక్టర్ దాసరి వేణుతో కలిసి ఆదిలాబాద్ లోక్‌సభ ఎన్నికల కొరకు జిల్లాలోని సిర్పూర్, ఆసిఫాబాద్ నియోజకవర్గాల సెక్టోరల్ అధికారులకు ఈవీఎంపై ఏర్పాటు చేసిన శిక్షణ కార్య క్రమానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సెక్టోరల్ అధికారులు ఈవీఎంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలు సజావుగా సాగడంలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదన్నారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలింగ్ రోజున వినియోగించే బ్యాలెట్‌యూనిట్లు, కంట్రోల్‌యూనిట్లు, వీవీ ప్యాట్లపై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. పోలింగ్ రోజున పోలింగ్ కేంద్రాలలో ఈవీఎంల సమస్య తలెత్తినట్లయితే అదనంగా కేటాయించి అందు బాటులో ఉన్న ఈవీఎంలను వినియోగించడం ద్వారా పోలింగ్‌ప్రక్రియలో ఎలాంటి అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో సిద్ధంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, మాస్టర్ ట్రైనర్లు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.

● బ్యాంకర్లు లక్ష్యాల ప్రకారం రుణాలు అందించాలి..

బ్యాంకర్లు నిర్దేశితలక్ష్యాల ప్రకారం రుణాలు అందించేందుకు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ దీపక్‌తివారి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో ఏర్పాటుచేసిన జిల్లాస్థాయి బ్యాంకర్ల సమీక్ష సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలోని బ్యాంకర్లు నిర్దేశించిన రుణ లక్ష్యాలను సాధించే విధంగా కృషి చేయాలన్నారు. ఆదివాసీ గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన జన్‌మన్‌పథకంలో భాగంగా జిల్లాలోని పీవీటీజీలకు వందశాతం బ్యాంకు ఖాతాలు తెరవాలన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం క్రింద గుర్తించిన 18 చేతి వృత్తులకు దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులను ఎంపిక చేసి రుణాలు అందించే దిశగా కృషిచేయాలన్నారు. ప్రధాన మంత్రి జన్‌మన్ బీమా ఖాతాలను వందశాతం తెరవాలన్నారు. ప్రభుత్వ నిర్దేశించిన ప్రకారం అర్హులైన రైతులకు రుణ పంపిణీచేసే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మహిళల ఆర్థిక స్వాలంబన కోసం ప్రభుత్వం స్వయం సహాయక సంఘాలకు అందిస్తున్న స్త్రీనిధి, ఇతరఆర్థిక చేయూత రుణాలను అందించడంతోపాటు సకాలంలో రికవరీచేసే విధంగా సెర్ప్, మెప్మా, బ్యాంకుఅధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.2,653 కోట్లు వార్షిక రుణలక్ష్యాన్ని నిర్దేశించగా ఇప్పటివరకు రూ.1,812 కోట్లు రుణలక్ష్యాన్ని సాధించామన్నారు. ఇదే క్రమంలో నిర్దేశిత లక్ష్యాన్న పూర్తిచేసే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో లీడ్ బ్యాంకు జిల్లా మేనేజర్ హను మంతరావు, ఆర్‌బీఐ ఎల్‌డీఎం అనీల్‌కుమార్, నాబార్డు డీడీ అబ్దుల్‌రావు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సురేందర్, జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి రమాదేవి పాల్గొన్నారు.

● వేసవిలో తాగునీటి ఎద్దడి లేకుండా చర్యలు..

వేసవికాలం సమీపిస్తున్నందున జిల్లాలో తాగునీటిఎద్దడి సమస్య తలెత్తకుండా పటిష్టమైన చర్యలు చేపట్టాలని అదనపుకలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో జిల్లా పంచాయతీ, మండల పంచాయతీ అధికారులు, మిషన్‌భగీరథ ఈఈ, డీఈ, ఏఈలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రానున్న వేసవికాలంలో జిల్లాలో తాగునీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా ప్రజలకు తాగునీరు అందించే విధంగా ముందస్తుచర్యలు తీసుకోవాలన్నారు. మిషన్‌భగీరథ పథకంలో భాగంగా ప్రతిఇంటికి నల్లాకనెక్షన్ ద్వారా తాగునీరు అందిస్తామన్నారు. పైప్‌లైన్ మరమ్మతులు, ఇతరసమస్యలు తలెత్త కుండా పర్యవేక్షించాలన్నారు. ఏమైనా మరమ్మతులు ఉన్నట్లయితే వేగంగా పూర్తిచేసి నిరంతరాయంగా తాగునీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత శాఖాధికారులు పాల్గొన్నారు.

రోగులకు సక్రమంగా వైద్యం చేయాలి



రోగులతో మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో తుకారాంభట్

సిర్పూర్(టి), ఫిబ్రవరి 17: గ్రామీణప్రాంత ప్రజలకు సక్రమంగా వైద్యం చేయాలని డీఎంహెచ్‌వో తుకారాంభట్ అన్నారు. మండలంలోని లోనవెల్లి పీహెచ్‌సీని శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రికి వచ్చిన పలు వురికి పరీక్షలు నిర్వహించి వారి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సిబ్బంది రిజిస్టర్, మందుల నిలువలు, అవుట్ పేషంట్ల సంఖ్య తదితర విష యాలపై డాక్టర్ నవతను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో సిబ్బంది నర్సయ్య, రాజలింగు, జలాల్, సిబ్బంది తదితరులు ఉన్నారు.

కూలీల సంఖ్యను పెంచాలి: ఎంపీడీవో



ఈజీఎస్ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీవో కృష్ణారావు

కెరమెరి, ఫిబ్రవరి 17: ఉపాధి హామీ పథకంలో కూలీల సంఖ్యను పెంచాలని ఎంపీడీవో కృష్ణారావు అన్నారు. శనివారం ఆయన కోటారి రింగన్‌ఘాట్ గ్రామాల్లో జరుగుతున్న ఈజీఎస్ పనులను పరిశీలించారు. వారి పనిప్రదేశాల్లో వసతులు కల్పిం చాలన్నారు. అలాగే కోటారి, రింగన్‌ఘాట్ గ్రామపంచాయతీల ఆధ్వర్యంలో చేపడుతున్న నర్సరీలను పరిశీలించారు. అనం తరం మండల కేంద్రంలో సీసీ రోడ్డు పనులను పరిశీలించారు.

పోలింగ్ కేంద్రాన్ని పరిశీలించిన ఆర్డీవో



పోలింగ్‌కేంద్రాలను పరిశీలిస్తున్న ఆర్డీవో లోకేష్

కెరమెరి, ఫిబ్రవరి 17: మండలంలోని కల్లెగాం, ధనోర, సుర్దాపూర్, మోడి గ్రామాల్లో పోలింగ్ కేంద్రాలను ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేష్‌కుమార్ పరిశీలించారు. కేంద్రాలలో అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేయాలన్నారు. ఆయన వెంట డీటీ సంతోష్‌కుమార్, బీఎల్‌వోలు ఉన్నారు.



మొక్కలతోనే మానవ మనుగడ



కాసిపేట 1వ గనిపై మొక్కలు నాటుతున్న సింగరేణి డైరెక్టర్ నాగేశ్వర్‌రావు

కాసిపేట, ఫిబ్రవరి 17 : మొక్కలతోనే మానవ మనుగడ అని సింగరేణి ఎస్‌వోటూ డైరెక్టర్ నాగేశ్వర్‌రావు అన్నారు. శనివారం ఆయన కాసిపేట1వ గనిని సందర్శించారు. గని ఆవరణలో మొక్కలు నాటారు. కాసిపేట టన్నెల్ మెయిన్ పనులను, మ్యాన్ రైడింగ్ ఏర్పాట్లను ఆయన పర్యవేక్షించారు. ఆయన మాట్లాడుతూ టన్నెల్ పనుల్లో వేగం పెంచి మ్యాన్ రైడింగ్‌ను త్వరగా పూర్తిచేయాలన్నారు. మొదటిసారిగా వచ్చిన ఆయనను కార్మికనాయకులు, అధికారులు ఘనంగా సన్మానిం చారు. కార్యక్రమంలో ఏజెంటు రాందాస్, గనిమేనేజర్ అల్లావుద్దీన్, ఏఐటీయూసీ బెల్లంపల్లి బ్రాంచి కార్యదర్శి దాగం మల్లేష్, రాజేందర్, నాగేశ్వర్‌రావు, తదితరులు పాల్గొన్నారు.

బొగ్గు గనులు సింగరేణికి కేటాయించండి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 17: తెలంగాణ ప్రాంతంలోని బొగ్గు గనులను సింగరేణికి కేటాయించాలని కోరుతూ ఏఐటీయూసీ రాష్ట్రఅధ్యక్షుడు వి సీతారామయ్య కోరారు. ఓసీపీపై ఈకోపార్క్ ప్రారంభించ డానికి వచ్చిన కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి అమ్రిత్‌లాల్ మీనాకు ఆయన వినతిపత్రం అందించారు. కాంట్రాక్టు కార్మికులకు హైపవర్‌కమిటీ వేతనాలు అందించాలని, కోల్ ఇండియా మాదిరిగా ఆదాయపు పన్నుపై మినహాయింపు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ ఉపప్రధాన కార్యదర్శి ముష్కె సమ్మయ్య, బ్రాంచ్‌కార్యదర్శి ఎస్‌కె బాజీసైదా, సహాయకార్యదర్శి మోత్కూరి కొమురయ్య, ఉపాధ్యక్షుడు కొట్టె కిషన్‌రావు పాల్గొన్నారు.

దేశానికే వన్నె తెస్తున్న ఎస్టీపీపీ



అమృత్‌లాల్ మీనాను సన్మానిస్తున్న సీఎండీ బలరాం, ఎస్టీపీపీ అధికారులు

జైపూర్, ఫిబ్రవరి 17: జైపూర్‌లోని ఎస్టీపీపీ పవర్‌ప్లాంటు దేశానికే వన్నె తెస్తోందని కేంద్ర బొగ్గు మంత్రిత్వ శాఖ కార్యదర్శి అమృత్‌లాల్ మీనా పేర్కొన్నారు. శనివారం జైపూర్‌లోని ఎస్టీపీపీని సింగరేణి సీఎండీ బలరాంతో కలిసి ఆయన సందర్శించారు. ఎస్టీపీపీ ప్లాంట్‌లో నీటిపై తేలియాడే 5ఎండబ్ల్యూ సౌరవిద్యుత్ ప్లాంట్‌ను, భూమిపై ఏర్పాటుచేసిన 10ఎండబ్ల్యూ సౌర విద్యుత్ కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఎస్టీపీపీ పరిపాలన విభాగంలోఏర్పాటు చేసిన ఉద్యానవనాన్ని ప్రారంభించి మొక్కలను నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ తమశాఖ తరుపున సింగరేణికి అవసరమైన సహాయసహకారాలు అందిస్తానన్నారు. అనంతరం డైరెక్టర్ ఈఅండ్ ఎం సత్యనారాయణరావు ఎస్టీపీపీ, సోలార్ ప్లాంట్లపై ప్రజంటేషన్ ఇచ్చారు. సీఎండీ బలరాం మాట్లాడుతూ అమృత్‌లాల్ మీనా సింగరేణికి అన్నివిధాలుగా చేయూతనిస్తున్నారని ఆయన దిశానిర్దేశంలో సింగరేణి మరింత అభివృద్ధి సాధిస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు. కార్యక్రమంలో ఎస్టీపీపీ అధికారులు ఎన్‌వీకే శ్రీనివాస్, వెంకటేశ్వర్‌రెడ్డి, సురేష్, సింగ్, చింతలశ్రీనివాస్, శ్రీరాంపూర్, ఆర్జీ2, మందమర్రి జీఎంలు సంజీవరెడ్డి, సూర్యనారాయణ, మనోహర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు ఈకో పార్కులు అవసరం..

శ్రీరాంపూర్: ఉపరితల గనుల(ఓసీపీ) కోసం తీసుకునే భూముల నుంచి బొగ్గు తొలగించిన అనంతరం ఆయాప్రాంతాల్లో ప్రజల కోసం ఈకో పార్కులు అభివృద్ధి చేయాలని కేంద్రబొగ్గు శాఖ కార్యదర్శి అమ్రిత్ లాల్ మీనా అన్నారు. శ్రీరాంపూర్ ఓసీపీ ఆవరణలో నిర్మించనున్న ఈకో పార్కుకు ఆయన శంకుస్థాపన చేశారు. అనంతరం మాట్లాడుతూ, శ్రీరాంపూర్ ఏరియాలో ఈకో పార్కు మొద టిసారని పేర్కొన్నారు. దీనివల్ల ప్రజలకు ఆహ్లాదం కలగడంతో పాటు బొగ్గుతీసిన అనంతరం భూమిని మళ్లీవినియోగించే అవకాశం ఉంటుందన్నారు. ఈకో పార్క్ సిద్ధం కావడానికి ఒక ఏడాది పడుతుందని ఏరియా జీఎం చెప్పారని, చాలా సంతోషిం చదగిన విషయమని ఆయన తెలిపారు. అనంతరం ఆయన మొక్కలునాటారు. బొగ్గుఉత్పత్తిని పరిశీలించారు. కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్ బలరాండైరెక్టర్లు డి సత్యనారాయణ రావు (ఈఅండ్ ఎం), జి వెంకటేశ్వర్ రెడ్డి (ప్రాజెక్ట్స్అండ్‌ప్లానింగ్), ఎన్.వి.కె. శ్రీనివాస్ (ఆపరేషన్స్అండ్‌పర్సనల్), జీఎం(కో-ఆర్డినేషన్) ఎంసురేష్, శ్రీరాంపూర్ జీఎం సంజీవరెడ్డి, ఏఐటీయూసీ రాష్ట్ర అధ్యక్షుడు వి సీతారామయ్య, ఇతర సింగరేణి అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించండి..

తమ సమస్యలు పరిష్కరించాలంటూ సీఎంఓఏఐ అపెక్స్‌కమిటీ సీనియర్ ఉపాధ్యక్షుడు ఏవీరెడ్డి, ఉపాధ్యక్షుడు సిహెచ్ శ్రీనివాస్ కోరారు. ఓసీపీపై ఈకోపార్క్ ప్రారంభించడానికి శనివారం వచ్చిన కేంద్ర బొగ్గుశాఖ కార్యదర్శి అమ్రిత్‌లాల్ మీనాను వారు సన్మానించి వినతిపత్రం అందించారు. బొగ్గుగనులను సింగరేణికి కేటాయించాలని, ఆర్థికవనరులు అందుబాటులో ఉండేలా చూడాలని తదితర సమస్యలు పరిష్కరించాలని విన్నవించారు. కార్యక్రమంలో సీఎంఓఏఐ శ్రీరాంపూర్ ఏరియా అధ్యక్షుడు కెవెంకటేశ్వర్‌రెడ్డి, ప్రధానకార్యదర్శి చంద్రశేఖర్, ఉపాధ్యక్షుడు కె కిరణ్‌కుమార్, ఎస్‌టీపీపీ అధ్యక్షుడు ఎస్ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

సంస్థ కోసం పనిచేసే వారికి ఆదరణ: జీఎం మనోహర్

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 17: సంస్థ అభివృద్ధి, కార్మిక సంక్షేమం కోసం పనిచేసే అధికారులకు కార్మికులఅండదండలు ఎప్పుడూ ఉంటాయని జీఎం మనోహర్ అన్నారు. ఈనెల పదవీవిరమణ పొందబోతున్న ఎస్‌వోటూ డైరెక్టర్‌పీపీ నాగేశ్వర్‌రావు ఆత్మీయఅభినందన కార్యక్రమం జీఎం కార్యాలయంలో నిర్వహించారు.

ఈ సందర్భంగా జీఎం మాట్లాడుతూ ఈఏరియా అభివృద్ధికి ఆయనచేసిన సేవలు మరువలేని వన్నారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు.

కార్యక్రమంలో ఎస్‌వోటూ జీఎం రాజేశ్వర్‌రెడ్డి, కేకే1 గ్రూపు ఏజెంట్ రామదాసు, డీజీఎం ఐఈడీరాజన్న, పర్సనల్ మేనేజర్ శ్యాంసుందర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

బెల్లంపల్లి, ఫిబ్రవరి 17 : వంద పడకల ఆసుపత్రిలో వైద్యులు రోగులకు మెరుగైన వైద్య సేవలందించాలని మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య అన్నారు. శనివారం ఆసుపత్రిలోని పలు వార్డులను సందర్శించి రోగులతో మాట్లాడారు. వైద్యులతో ఆయన మాట్లాడుతూ నియోజకవర్గంలోని మారుమూల గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో ప్రభుత్వ ఆసుపత్రికి రోగులు వస్తున్నారని, రోగుల పట్ల నిర్లక్ష్యం చేయకుండా మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. విధుల్లో నిర్లక్ష్యంగా వ్యవహరించకుండా సమయపాలన పాటిస్తూ మెరుగైన వైద్య సేవలందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి వైద్యులు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 17: వేసవి సమీపిస్తున్నం దున ఉపాధిహామీ పనులు చేసేటప్పుడు కూలీలు జాగ్ర త్తలు తీసుకోవాలని ఎంపీడీవో రాజేశ్వర్ సూచించారు. శనివారం చిర్రకుంట, ఆదిల్‌పేట గ్రామాల్లోని నర్సరీలను, ఉపాధిహామీ పనులను ఆయన పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ కూలీ పనులకు వచ్చేటప్పుడు వెంట నీరు తెచ్చుకోవాలని, ఉదయం పూటను పనులను ముగించు కోవాలని సూచించారు. అనంతరం ఎంపీడీవోను ఎంపీపీ గుర్రం మంగశ్రీనివాస్‌గౌడ్ శాలువాలతో సన్మానించారు. ఏపీవో రజియాసుల్తానా, కార్యదర్శులు శిరీష, హిమబిందు, ఫీల్డ్ అసిస్టెంట్ ఈద లింగయ్య, టీఏలు రాజన్న, రాజమౌళి, ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

యాదాద్రి బ్రేక్ దర్శనం అమలుపై
రాజన్న ఆలయ అధికారుల పరిశీలన

వేములవాడ, ఫిబ్రవరి 17 : ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో వీఐపీ బ్రేక్ దర్శనం అమలు సాధ్యాసాధ్యాలపై అధికారులు యాదాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో క్షేత్రస్థాయి పరిశీలన జరిపారు. తిరుమల, యాదాద్రి ఆలయాల తరహాలో రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలోనూ బ్రేక్ దర్శనం సౌకర్యం కల్పించేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని స్థానిక శాసనసభ్యుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ఇటీవల సూచించారు. ఈ మేరకు రాజన్న ఆలయ ఏఈవో బి.శ్రీనివాస్, ప్రొటోకాల్ పర్యవేక్షకులు శ్రీరాములు, నాగుల మహేష్, ఇంజనీరింగ్ అధికారి నాగరాజు శనివారం యాదాద్రి వెళ్లి అక్కడ వీఐపీ బ్రేక్ దర్శనాల విధి విధానాలను పరిశీలించారు. ఈ సందర్భంగా యాదాద్రి ఆలయ ప్రొటోకాల్ అధికారులు ఏఈవో రామ్మోహన్, పర్యవేక్షకుడు రాజన్ బాబు వీఐపీ బ్రేక్ దర్శనం కోసం తీసుకుంటున్న చర్యలు, అమలుతీరును వివరించారు. ఉదయం 9 గంటల నుంచి 10 వరకు, సాయంత్రం 4 గంటల నుంచి 5 వరకు 1500 మంది చొప్పున రోజుకు మొత్తం మూడు వేల మందికి వీఐపీ బ్రేక్ దర్శన సౌకర్యం కల్పిస్తున్నామని, వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ రుసుము కింద 300 రూపాయలు వసూలు చేస్తున్నట్లు వివరించారు. సామాన్య భక్తులకు ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక క్యూ లైన్ మీదుగా వీఐపీ బ్రేక్ దర్శనం భక్తులను అనుమతిస్తున్నట్లు పేర్కొన్నారు.

రేవంత్.. సంకుచిత వ్యాఖ్యలు మానుకోవాలి

» బీసీల గురించి రాహుల్ మాట్లాడడం విడ్డూరం: కవిత



హైదరాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): తెలంగాణ ఏర్పాటు తర్వాత చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే(ఎస్‌కేఎస్) వివరాలు ఒకే కుటుంబం దగ్గర ఉన్నాయంటూ సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడడం తగదని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. ఇకనైనా సంకుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని సూచించారు. 2011లో యూపీఏ ప్రభుత్వం రూ.4,500 కోట్ల ఖర్చుతో దేశవ్యాప్తంగా కులగణన చేసినా, నివేదిక మాత్రం బయటపెట్టలేదని దుయ్యబట్టారు. ఆ వివరాలను గాంధీ కుటుంబం దాచిపెట్టుకుందా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఇప్పుడు బీసీల గురించి మాట్లాడడం విడ్డూరంగా ఉందన్నారు. హైదరాబాద్‌లోని తన నివాసంలో శనివారం ఆమె మీడియాతో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ మొదటి నుంచి బీసీల వ్యతిరేకి అని, గతంలో పార్లమెంట్‌లోనే రాజీవ్‌గాంధీ బీసీలకు వ్యతిరేకంగా మాట్లాడారని ఆరోపించారు. తలా తోకా లేకుండా ప్రవేశపెట్టిన తీర్మానంతో కులగణన ఎలా చేస్తారని నిలదీశారు. లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీతో బీఆర్ఎస్ పొత్తు ఉంటుందన్న ఊహాగానాలపై అడిగిన ప్రశ్నకు కవిత ఆచితూచి స్పందించారు. పొత్తు అంశం గురించి చెప్పేంత స్థాయి తనది కాదని పేర్కొన్నారు.

రవాణా శాఖలో భారీగా బదిలీలు

» ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌లు, 23 మంది ఆర్టీఓలు, 150 మంది ఎంవీఐల బదిలీ

రవాణా శాఖలో ఏళ్ల తరబడి నుంచి ఒకే ప్రాంతంలో పనిచేస్తున్న పలువురు రవాణాశాఖ అధికారులు(ఆర్టీఓ), ఎంవీఐలను బదిలీ చేస్తూ ప్రభుత్వం శనివారం ఉత్తర్వులు జారీ చేసింది. రాజకీయ పైరవీలతో పని చేయాల్సిన కేంద్రానికి బదులుగా లాభదాయకమైన చెక్‌పోస్టుల్లో డిప్యూటేషన్‌పై పనిచేస్తున్న మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌లు, సహాయ మోటార్ వెహికిల్ ఇన్‌స్పెక్టర్‌ల డిప్యూటేషన్‌లను గతవారం ప్రభుత్వం రద్దు చేసింది. తాజాగా రవాణా శాఖలో పూర్తి స్థాయిలో ప్రభుత్వం బదిలీలతో ప్రక్షాళన ప్రారంభించింది. మొట్టమొదటి సారిగా ప్రతీ అధికారి బదిలీ కోసం ప్రత్యేక జీవోను విడుదల చేసింది. ఏడుగురు డిప్యూటీ ట్రాన్స్‌పోర్టు కమిషనర్‌లు, 23 మంది ఆర్టీఓలు, 150 మంది ఎంవీఐలను బదిలీ చేసింది.

గొర్రెల కొనుగోళ్ల బిల్లుల చెల్లింపులో మోసం!

» దర్యాప్తులో దూకుడు పెంచిన ఏసీబీ

» ఏపీ రైతుల స్టేట్‌మెంట్ రికార్డు

ఆంధ్రప్రదేశ్ రైతుల నుంచి గొర్రెల యూనిట్లు కొనుగోలు చేసి వారికి బిల్లులు చెల్లించకుండా దారి మళ్లించిన కేసు దర్యాప్తులో ఏసీబీ దూకుడు పెంచింది. ఎనిమిది మంది రైతులను శనివారం విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేసింది. ఏపీకి చెందిన 18 మంది రైతుల నుంచి కొనుగోలు చేసిన 133 యూనిట్ల గొర్రెలకు సంబంధించి రూ.2.8 కోట్లు చెల్లించాల్సి ఉంది. అయితే ఎంతకీ తమ బిల్లు చెల్లింపుకాకపోవడంతో రైతులు పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో ఆరా తీయగా బిల్లులు మంజూరైనట్లు తెలిసింది. తమ పేరుతో వేరొకరు బిల్లులు తీసుకున్నట్లు తెలియడంతో తాము మోసపోయినట్టు గుర్తించిన బాధితులు గత డిసెంబరులో సైబరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. తమ వద్ద కొన్న గొర్రెల యూనిట్లకు డబ్బులు చెల్లించలేదని కాంట్రాక్టర్‌తోపాటు పశుసంవర్ధక శాఖ అధికారులపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేశారు. ఈ కేసు ఆధారంగా అవినీతి కోణంలో ఏసీబీ అధికారులు విచారణ చేపట్టారు. 8 మంది ఏపీ రైతులను విచారించి స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. కాంట్రాక్టర్ మోహినుద్దీన్, పశుసంవర్ధక శాఖ అసిస్టెంట్ డైరెక్టర్లు రవి కుమార్, కేశవసాయిపై కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

కాంగ్రెస్ గూటికి భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం?



ఖమ్మం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలం బీఆర్ఎస్ ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు త్వరలోనే కాంగ్రెస్‌లో చేరబోతున్నట్లు తెలుస్తోంది. ఈ మేరకు హైదరాబాద్‌లో చర్చలు జరిగినట్లు కాంగ్రెస్ వర్గాలు పేర్కొంటున్నాయి. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పది అసెంబ్లీ నియోకవర్గాలుండగా.. భద్రాచలంలో మాత్రమే బీఆర్ఎస్ విజయం సాధించింది. గతంలో బీఆర్ఎస్‌లోనే ఉన్న తెల్లం వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికలకు ముందు ప్రస్తుత రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డితో కలిసి కాంగ్రెస్‌లో చేరారు. అయితే భద్రాచలంలో కాంగ్రెస్ నుంచి అప్పటికి సిటింగ్ ఎమ్మెల్యేగా పొదెం వీరయ్య ఉండడంతో తెల్లంకు టికెట్ విషయంలో భరోసా లభించలేదు. అదే సమయంలో బీఆర్ఎస్ నుంచి టికెట్ ఆఫర్ రావడంతో వెంకట్రావు మళ్లీ బీఆర్ఎస్ గూటికి చేరారు. జిల్లాకు చెందిన మంత్రి పొంగులేటి అనుచరుడిగా ఉన్న వెంకట్రావు అసెంబ్లీ ఎన్నికల తర్వాత వెంటనే కాంగ్రెస్‌లో చేరతారని ప్రచారం జరగగా.. ఆయన కొట్టిపారేశారు. ప్రస్తుతం రాష్ట్ర ప్రభుత్వం నియోజకవర్గ అభివృద్ధికి రూ.10కోట్లు నిధులు కేటాయించింది. ఆ నిధుల వినియోగంపై జిల్లా ఇన్‌చార్జ్ మంత్రులకు అధికారం కల్పించింది. దీనికితోడు త్వరలో మార్కెట్ కమిటీలతో పాటు పలు నియామక కమిటీలకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టబోతోంది. ఈ నేపథ్యంలోనే తెల్లం కాంగ్రెస్ గూటికి చేరేందుకు ఆసక్తి చూపుతున్నట్టు తెలిసింది. జిల్లా మంత్రి పొంగులేటితో పాటు మరో రాష్ట్ర మంత్రితో మంతనాలు సాగించి పార్టీలో చేరేందుకు నిర్ణయం తీసుకున్నట్టు తెలిసింది. లోక్‌సభ ఎన్నికలకు ముందే వెంకట్రావు కాంగ్రెస్ తీర్థం పుచ్చుకునే అవకాశం ఉందని సమాచారం. అయితే తెల్లం వర్గీయులు మాత్రం తమ ఎమ్మెల్యే బీఆర్ఎస్‌లోనే ఉంటారని, కాంగ్రెస్‌లో చేరే అవకాశం లేదని చెబుతున్నారు.

సీపీఆర్ చేసి వ్యక్తి ప్రాణాలు కాపాడిన ఎస్సై

వీడియో వైరల్ కావడంతో ప్రశంసల వెల్లువ



బాధితుడికి సీపీఆర్ చేస్తున్న ఎస్సై మైబెల్లి

ఇబ్రహీంపట్నం, ఫిబ్రవరి 17(ఆంధ్రజ్యోతి) : కుటుంబ సమస్యలతో వేదనకు గురైన ఓ వ్యక్తి చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్యకు యత్నించాడు. సమాచారం అందుకున్న ఎస్సై హుటాహుటిన అక్కడికి చేరుకొని బాధితుడికి సీపీఆర్ చేయడంతో అతను ప్రాణాలతో బయటపడ్డాడు. ఈ ఘటన రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. బెంగాల్‌కు చెందిన సంతోష్ ముఖర్జీ(38) ఇబ్రహీంపట్నంలోని బీఈఎల్ కన్‌స్ట్రక్షన్ సంస్థలో కూలి పని చేస్తున్నాడు. కుటుంబ సమస్యలతో మానసిక వేదనకు గురైన సంతోష్.. శనివారం ఉన్నట్టుండి తాను పనిచేసే సంస్థ సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం వైపు వెళ్లాడు. గమనించిన తోటి కూలీలు పోలీసు వాహనంలో అటుగా వచ్చిన ఎస్సై మైబెల్లికి సమాచారమిచ్చారు. వెంటనే స్పందించిన ఎస్సై చుట్టుపక్కల వెతకగా.. సంతోష్ చెట్టుకు ఉరేసుకుని కనిపించాడు. కిందకి దింపి చూసి శ్వాస ఆడటం లేదని తెలిసి సీపీఆర్ చేశారు. కొద్దిసేపటికి బాధితుడు స్పృహలోకి రావడంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం అతను కోలుకుంటున్నాడు. కాగా, బాధితుడికి ఎస్సై మైబెల్లి సీపీఆర్ చేస్తున్న వీడియో వైరల్ కావడంతో ఆయన చేసిన పనికి సర్వత్రా ప్రశంసలు వెల్లువెత్తుతున్నాయి.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

పాల్గొన్న ముఖ్య నేతలు, బీఆర్ఎస్ శ్రేణులు.. ఆటో డ్రైవర్లకు ప్రమాదబీమా పత్రాలు అందజేసిన కేటీఆర్

» 'అతనే ఒక చరిత్ర' పేరిట కేసీఆర్‌పై డాక్యుమెంటరీ ప్రదర్శన

» కేసీఆర్‌కు గవర్నర్, సీఎం రేవంత్, హరీశ్, కేటీఆర్, కవిత శుభాకాంక్షలు

హైదరాబాద్/జగదేవ్‌పూర్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): బీఆర్ఎస్ పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ 70వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శనివారం తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో 70 కిలోల కేక్‌ను కట్‌చేశారు. అంతకుముందు బీఆర్ఎస్ నేతలతో కలిసి పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తెలంగాణ తల్లి విగ్రహానికి, ప్రొఫెసర్ జయశంకర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన చేతుల మీదుగా పలువురు ఆటో డ్రైవర్లకు రూ.1లక్ష కవరేజీతో కూడిన ప్రమాదబీమా పత్రాలను అందజేశారు. అదేవిధంగా దివ్యాంగులకు వీల్ చైర్లను పంపిణీ చేశారు. రాజకీయం, తెలంగాణ ఉద్యమ నేపథ్యం, కేసీఆర్ జీవితంలోని ముఖ్యమైన సందర్భాలపై 'అతనే ఒక చరిత్ర' పేరిట సికింద్రాబాద్ పార్లమెంటు నియోజకవర్గ పార్టీ ఇన్‌చార్జి తలసాని సాయికిరణ్ యాదవ్ ఆధ్వర్యంలో రూపొందించిన డాక్యుమెంటరీని ప్రదర్శించారు. కేసీఆర్ ఆమరణ దీక్ష విశేషాలను వివరించేలా ఏర్పాటు చేసిన ఫొటో ప్రదర్శన ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం ప్రమాదవశాత్తు మరణించిన 70 మంది బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలకు ప్రమాద బీమా కింద ఒక్కొక్కరికి రూ.2లక్షల చొప్పున మంజూరైన ఆర్థిక సహాయం చెక్కులను మాజీ మంత్రులు తలసాని, మహమూద్ అలీ అందజేశారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపీలు కె.కేశవరావు, బడుగుల లింగయ్య యాదవ్, వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్సీ మధుసూదనాచారి, జీహెచ్ఎంసీ మేయర్ విజయలక్ష్మి, మాజీ మంత్రులు మహమూద్‌అలీ, తలసాని, నిరంజన్‌రెడ్డి, కొప్పుల ఈశ్వర్, శ్రీనివాస్ గౌడ్, పలువురు పార్టీ ముఖ్య నేతలు పాల్గొన్నారు. కాగా, కేసీఆర్‌కు రాష్ట్ర గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఆమె శుభాకాంక్షలు తెలుపుతూ రాసిన లేఖను, పుష్పగుచ్ఛాన్ని గవర్నర్ కార్యాలయ ప్రతినిధి ఒకరు తెలంగాణ భవన్‌లో అందజేశారు. కేసీఆర్‌కు మాజీ మంత్రి హరీశ్‌రావు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ స్వాప్నికుడు, స్వరాష్ట్ర సాధకుడు అని ట్విటర్ వేదికగా కొనియాడారు. కేసీఆర్‌కు జనసేన అధినేత పవన్ కల్యాణ్ హృదయపూర్వక జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పోరాట పటిమతో అంచలంచెలుగా ఎదిగిన నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు.



ఆటో డ్రైవర్లకు చెక్కులు అందజేస్తున్న కేటీఆర్

కేసీఆర్ ప్రతిపక్ష నేత పాత్రను సమర్థంగా పోషించాలి: రేవంత్

అసెంబ్లీ వేదికగా మాజీ సీఎం కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. "40 ఏళ్ల కేంద్ర, రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ పాత్ర పోషించిన కేసీఆర్.. తెలంగాణ పునర్‌నిర్మాణంలో ప్రతిపక్ష నాయకుడి పాత్రను సమర్థంగా పోషించాలి. భగవంతుడు ఆయనకు ఆయురారోగ్యాలు ప్రసాదించాలి' సీఎం రేవంత్ ఆకాంక్షించారు.

ఎర్రవల్లిలో ఆయుష్య హోమం

కేసీఆర్ 70వ జన్మదినం సందర్భంగా శనివారం ఆయన దత్తత గ్రామమైన సిద్దిపేట జిల్లా మర్కుక్ మండలం ఎర్రవల్లిలో మాజీ సర్పంచ్ భాగ్యబాల్ రాజు ఆధ్వర్యంలో ఆయుష్య హోమం నిర్వహించారు. ఉదయం రంగనాయకస్వామి ఆలయంలో కేసీఆర్ పేరున అర్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రాథమిక వైద్య ఆరోగ్య కేంద్రంలో పండ్లు పంపిణీ చేశారు. మరోవైపు.. కేసీఆర్ తన జన్మదిన వేడుకలను ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో నిరాడంబరంగా జరుపుకొన్నారు. శనివారం ఉదయం మాజీ మంత్రి కేటీఆర్, ఎమ్మెల్సీ కవిత, ఎఫ్‌డీసీ మాజీ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి వ్యవసాయ క్షేత్రానికి వచ్చి కేసీఆర్‌ను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతారెడ్డిపై అవిశ్వాసం

» కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే బీఆర్ఎస్ ప్రతిపాదన

» వికారాబాద్ అదనపు కలెక్టర్‌కు తీర్మాన ప్రతి అందజేత

వికారాబాద్, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): వికారాబాద్ జడ్పీ చైర్‌పర్సన్ పట్నం సునీతామహేందర్‌రెడ్డిపై బీఆర్ఎస్ జడ్పీటీసీ సభ్యులు అవిశ్వాసం ప్రకటించారు. మొత్తం 12 మంది జడ్పీటీసీలు చైర్‌పర్సన్‌పై అవిశ్వాసం ప్రకటిస్తూ సంతకాలు చేసిన తీర్మాన పత్రాన్ని శనివారం జిల్లా అదనపు కలెక్టర్ లింగ్యానాయక్‌కు అందజేశారు. కాంగ్రెస్‌లో చేరిన మరుసటి రోజే వ్యూహాత్మకంగా వికారాబాద్, తాండూరు మాజీ ఎమ్మెల్యేలు మెతుకు ఆనంద్, రోహిత్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జడ్పీటీసీలు సునీతపై అవిశ్వాసం ప్రకటించారు. ఈ తీర్మానంపై బీఆర్ఎస్ జడ్పీటీసీలు జడ్పీ వైస్ చైర్మన్ బైండ్ల విజయకుమార్(మోమిన్‌పేట), కె.నాగిరెడ్డి(దోమ), కె.మహిపాల్(దౌల్తాబాద్), ఎం.మేఘమాల(పూడూరు), కె.సుజాత (ధారూరు), కె.జయమ్మ(నవాబుపేట), నాగరాణి(కొడంగల్), హరిప్రియ(పరిగి), మంజుల(తాండూరు), ప్రమోదిని(వికారాబాద్), పి.మధుకర్(మర్పల్లి), కె.రాందాస్(కులకచర్ల) సంతకాలు చేశారు. అవిశ్వాస తీర్మానం అందజేసిన 15 రోజుల్లో అధికారులు నోటీసులు జారీ చేయాల్సి ఉంటుంది. అయితే, ఈ అంశంలో అధికారులు ఏ విధంగా వ్యవహరించనున్నారన్న దానిపై ఉత్కంఠ నెలకొంది. ప్రస్తుతం వికారాబాద్ జిల్లా పరిషత్‌లో బీఆర్ఎస్‌కు 14మంది సభ్యులు ఉండగా, కాంగ్రెస్‌కు నలుగురు సభ్యులు ఉన్నారు. కాంగ్రెస్‌లో చేరిన సునీతా మహేందర్‌రెడ్డి బేషరతుగా చైర్‌పర్సన్ పదవికి రాజీనామా చేయాలని జడ్పీ వైస్ చైర్‌పర్సన్ బైండ్ల విజయ్‌కుమార్ డిమాండ్‌చేశారు. రాజీనామా చేయకుండానే ఆమె పార్టీ మారడాన్ని ఖండిస్తూ అవిశ్వాసం ప్రకటించామన్నారు. ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి సైతం తన పదవికి రాజీనామా చేసిన తర్వాతే కాంగ్రెస్‌లో చేరాలని సూచించారు. బీఆర్ఎస్‌లో చేరినప్పుడు ఏమి ఆశించి వచ్చారో... అదే ఆశించి ఇప్పుడు కాంగ్రెస్‌లోకి వెళ్లారని విమర్శించారు. పట్నం దంపతులకు పదవీ వ్యామోహమే తప్ప.. ప్రజలపై ప్రేమ లేదని దుయ్యబట్టారు.

పదో తరగతి విద్యార్థులు పరీక్షలపై భయం వీడాలి



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ రాహుల్, కెరీర్ గైడెన్స్‌లో మాట్లాడుతున్న అధికారులు

లక్షెట్టిపేటరూరల్, ఫిబ్రవరి 17: పదో తరగతి విద్యార్థులు పరీక్షలంటే భయపడవద్దని అదనపు కలెక్టర్ రాహుల్ అన్నారు. పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో శనివారం పదో తరగతి విద్యార్థులకు రానున్న వార్షిక పరీక్షలపై అవగాహన ప్రేరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో ప్రణాళికబద్ధంగా చదవాలని సూచించారు. విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు వస్తుందని తెలిపారు. డీఈవో యాదయ్య మాట్లాడుతూ రానున్న నెల రోజులు చాలా కీలకమని, పక్కా ప్రణాళికతో సిద్ధమైతే నూరు శాతం ఫలితాలు సాధించవచ్చని తెలిపారు. పరీక్షలంటే భయం వీడాలని, ఉత్తమ ఫలితాలు తీసుకురావడానికి విద్యాశాఖ ఎల్లవేళలా అందరికి అందుబాటులో ఉంటుందని తెలిపారు. డిగ్రీ కళాశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ గంగన్న, డీఎల్‌పీవో ధర్మారాణి, మున్సిపల్ కమిషనర్ రాజశేఖర్, ఎంపీవో విజయప్రసాద్, జిల్లా విద్యాశాఖ కోఆర్డినేటర్లు చౌదరి, సత్యనారాయణమూర్తి, పరీక్షల విభాగం సహాయ కమిషనర్ దామోదర్‌రావు, డీసీఈబీ సెక్రెటరీ భీంరావు, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు, కుమారస్వామి, మహిపాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నస్పూర్: విద్యార్థులు భవిష్యత్తుపై దృష్టి సారించాలని మున్సిపల్ కమిషనర్ సీహెచ్. సతీష్, ఎస్ఐ రవికుమార్, వైద్యాధికారి డాక్టర్ సమత అన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల భవిష్యత్తు-మార్గదర్శకత్వం అనే అంశంపై 9, 10 తరగతుల విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ, సెల్‌ఫోన్, టీవీ ఇతర వ్యాపకాలపై దృష్టి మరల్చకుండా చదువుపై శ్రద్ధ పెట్టాలన్నారు. ఉపాధ్యాయుడు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

కోటపల్లి: దేవులవాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై పాఠశాల హెచ్‌ఎం శ్రీనివాసరావు అధ్యక్షతన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మండల స్థాయి అధికారులు, ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులు మంచి లక్ష్యాన్ని ఏర్పర్చుకుని ముందుకు వెళ్లాలని, అనుకున్న లక్ష్యాలను చేరాలని కోరారు. నోడల్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, వైద్యాధికారి సత్యనారాయణ, పశువైద్యాధికారి పవన్‌కుమార్, ఈఈ బద్రినాథ్‌స్వామి, ఏఈవో శేఖర్ పాల్గొన్నారు. సత్యసాయి సేవా ట్రస్టు ఆధ్వర్యంలో మంచాల రామ్మూర్తి విద్యార్థులకు ఆల్ ఆన్ వన్ మెటీరియల్ అందించారు.

దండేపల్లి: ద్వారకా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రేరణ కార్యక్రమం నిర్వహించారు. పదో తరగతి విద్యార్థులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థులు పాటించాల్సిన అంశాలపై మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సతీష్ వివరించారు. ఎంపీటీసీ మన్నె మనెమ్మ, హెచ్‌ఎం చిన్న నర్సయ్య, ఎంపీవో శ్రీనివాస్, ఏవో అంజింత్‌కుమార్, సీఆర్‌పీ సురేందర్, పాల్గొన్నారు.


కాసిపేట: విద్యార్థుల భవిష్యత్ తరగతి గదిలోనే రూపుదిద్దుకుంటుందని ఎంపీడీవో సత్యనారాయణసింగ్ అన్నారు. ధర్మారావుపేట జిల్లా పరిషత్ పాఠశాలలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. విద్యార్థులు పరీక్షల సమయంలో ఒత్తిడికి లోను కావద్దన్నారు. వ్యవసాయాధికారి వందన, ఎంపీవో నాగరాజు, ప్రధానోపాధ్యాయుడు సుధాకర్,రమేష్, సాంబమూర్తి, రమణారెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

వేమనపల్లి: పీహెచ్‌సీలో విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై తహసీల్దార్ రమేష్, ఎంపీవో బాపురావు, వైద్యుడు రాజేష్‌లు అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ విద్యార్థులు ఒక లక్ష్యాన్ని ఎంచుకుని దాన్ని సాధించేందుకు కష్టపడి చదవాలన్నారు. క్రమ శిక్షణతో ప్రణాళికబద్ధంగా చదివితే జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకుంటారన్నారు. ఏవో వీరన్న, ఉపాధ్యాయుడు శ్రీధర్‌రెడ్డి, ఆర్ఐ లక్ష్మణ్,కార్యదర్శి సిరాజ్ పాల్గొన్నారు.

చెన్నూరు: విద్యార్థులు కష్టపడి చదివి మంచి మార్కులు సాధించాలని ఎంఈవో రాధాకృష్ణమూర్తి సూచించారు. కిష్టంపేట జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో పదో తరగతి విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎంఈవో మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షలంటే భయపడకుండా పరీక్షలు రాయాలన్నారు. తహసీల్దార్ మల్లికార్జున్, ఎంపీడీవో మోహన్, పీహెచ్‌సీ వైద్యుడు కృష్ణతేజ, ఎంపీవో అజ్మత్ ఆలీ, ఏపీవో గంగాభవానీ, హెచ్‌ఎం సత్యనారాయణ, ఉపాధ్యాయులుపాల్గొన్నారు.

ఏసీసీ: జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో కెరీర్ గైడెన్స్‌ప్రోగ్రాం నిర్వహించారు. మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సతీష్, మున్సిపల్ ఇంజనీర్ మధుకర్, హెల్త్ ఎడ్యుకేటర్ అల్లాడి శ్రీనివాస్,నాందేవ్, రామ్మూర్తిలు హాజరై విద్యార్థులకు కెరీర్ గైడెన్స్‌పై అవగాహన కల్పించారు. వారు మాట్లాడుతూ ఒక లక్ష్యాన్ని ఎంచుకుని ప్రణాళికబద్ధంగా చదివితే మంచి భవిష్యత్ ఉంటుందన్నారు. సెక్టోరియల్ అధికారులు శ్రీనివాస్, ఇన్‌చార్జి హెచ్‌ఎం దుర్గయ్య, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలి



మాట్లాడుతున్న జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్

లక్షెట్టిపేటరూరల్, ఫిబ్రవరి 17 : విద్యార్థులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని లక్షెట్టిపేట జూనియర్ సివిల్ జడ్జి మహ్మద్ అసదుల్లా షరీఫ్ అన్నారు. పట్టణంలోని మహాత్మాజ్యోతిరావుపూలే బాలికల పాఠశాలలో శనివారం మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. జడ్జి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదివితే ఉన్నతస్థాయికి చేరుకుంటారని తెలిపారు. అనంతరం విద్యార్థులకు పలు చట్టాలపై అవగాహన కల్పించారు. న్యాయవాదులు అక్కల శ్రీధర్, గడికొప్పుల కిరణ్, ఏజీపీ పద్మ, రాజేశ్వర్, విద్యార్థులు పాల్గొన్నారు.

జైపూర్: రామారావుపేట పంచాయతీ ఆవరణలో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి బోయ శ్రీనివాసులు హాజరై మాట్లాడారు. మహిళల రక్షణకు అనేక చట్టాలు ఉన్నాయని తెలిపారు. ఒక కుటుంబం అభివృద్ధికి, ఉన్నతికి కుటుంబంలో ఉన్న మహిళలే కారణమని తెలిపారు. జిల్లా కోర్టులో పలు భార్యభర్తల గొడవల కేసులు నమోదవుతున్నాయని, సహనంతో ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలని అప్పుడే మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. డీఎల్ఎస్‌ఏ సెక్రటరీ, సీనియర్ సివిల్ జడ్జి అర్పితమారంరెడ్డి, లీగల్ ఎయిడ్ కౌన్సిల్స్ సంధాని, ఎండీ తాజుద్దీన్, రాములు, సదయ్య, కేవీపీ కో ఆర్డినేటర్ స్వర్ణలత, మాజీ సర్పంచు నామాల సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ మెయిన్స్‌లో విద్యార్థి ప్రతిభ

కోటపల్లి, ఫిబ్రవరి 17: మండలంలోని సూపాక గ్రామానికి చెందిన రైతు బిడ్డ విజయ్ ఇటీవల విడుదలైన జేఈఈ మెయిన్స్ ఫలితాల్లో 98.9 మార్కులతో అత్యుత్తమ ర్యాంకు సాధించాడు. నిరుపేద రైతు ముత్యంగారి సమ్మయ్యమల్లక్క దంపతుల కుమారుడైన విజయ్ 5వ తరగతి వరకు సూపాక ప్రభుత్వ పాఠశాలలో, 10వ తరతి వరకు కాసిపేట సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో చదివాడు. ప్రస్తుతం ఇంటర్ హైద్రాబాద్‌లోని ఓ ప్రైవేటు కళాశాలలో చదువుతున్న విజయ్ మెయిన్స్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంకు సాధించడపై గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు.

ఆదర్శ పాఠశాలలో తాగునీటి సమస్య తీర్చాలి

దండెపల్లి, ఫిబ్రవరి 17: లింగాపూర్ ఆదర్శ పాఠశాలలో తాగునీటి వసతి లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పాఠశాల సిబ్బంది, విద్యార్థుల తల్లిదండ్రులు అన్నారు. తాగు నీటి సమస్య తీర్చాలని శనివారం ఎంపీపీ గడ్డం శ్రీనివాస్, ఎంపీడీవో ప్రసాద్‌లకు వినతిపత్రం అందజేశారు. ఇన్‌చార్జి ప్రిన్సిపాల్ దుర్గం మహేశ్వర్ మాట్లాడుతూ విద్యార్థులు నీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారన్నారు. నెల రోజుల్లో తాగు నీటి సమస్య లేకుండా చర్యలు తీసుకుంటామని ఎంపీపీ హామీ ఇచ్చారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



ఆసిఫాబాద్‌లో కేక్ కట్ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 17: ఆసిఫాబాద్ పట్టణంలోని బీఆర్ఎస్‌పార్టీ కార్యాలయంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదినవేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా కేక్‌కట్‌చేసి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే ఆత్రం సక్కు, జడ్పీటీసీ నాగేశ్వర్‌రావు, ఎంపీపీ మల్లికార్జున్, సహకార చైర్మన్‌అహ్మద్,వెంకన్న,బాలేశ్వర్‌గౌడ్, శ్రీనివాస్,వెంకన్న, నిస్సార్,ఆహ్మద్,అన్సార్, సుగుణాకర్ పాల్గొన్నారు.

సిర్పూర్(యు): కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. కేక్, మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో మాజీమార్కెట్ కమిటీచైర్మన్ ఆత్రం భగవంత్‌రావు, వైస్ఎంపీపీ ఆత్రం ప్రకాష్, సహకార సంఘం చైర్మన్ కేంద్రే శివాజీ,మాజీ సర్పంచులు పాల్గొన్నారు.

లింగాపూర్: మండలకేంద్రంలో కేసీఆర్ జన్మదిన వేడుకలకు బీఆర్ఎస్‌నాయకులుఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో ఆత్రంఅనిల్, లక్యానాయక్, గైరిబాయి గనపత్, రాహూల్,కిషన్,నాను,హసిరాం,రమేశ్ పాల్గొన్నారు.

వాంకిడి: మండల కేంద్రంలో శనివారం మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగ కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ అజయ్‌కుమార్, ఎంపీటీసీ ప్రవీణ్, మాజీ సర్పంచ్ తుకారాం, నాయకులు సదాశివ్, రాకేష్, అమృతోష్, కమలాకర్,రవి తదితరులు పాల్గొన్నారు.

జైనూర్: మండల కేంద్రంలోని పీహెచ్‌సీలో బీఆర్ ఎస్ నాయకులురోగులకు పండ్లు పంపిణీ చేశారు. కేక్ కట్‌చేసి మిఠాయిలు పంచిపెట్టారు. జిల్లా గ్రంథాలయ మాజీచైర్మన్ కనకయాదవ్‌రావ్, మేస్రాం అంబాజీరావ్, మాజీ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఆత్రంశంకర్, నాయకులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్‌లో కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీహెచ్‌సీలో రోగు లకు పండ్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ నాయకులు

కొలాంలకు అన్ని వసతులు కల్పిస్తాం

సిర్పూర్(టి), ఫిబ్రవరి 17: కొలాం గిరిజనులకు అన్ని విధాల సౌకర్యాలు కల్పిస్తామని తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపీడీవో సత్యనారాయణ అన్నారు. శనివారం మండలంలోని కొలాంగూడ గ్రామాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఉన్న సమస్యలను ఏటీడబ్ల్యూవో ఖమర్ హుస్సేన్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బోరుబావిని సందర్శించారు. 84మంది కొలాంలకు పీవీటీజీ సర్టిఫికేట్లు అందజేశారు. వారివెంట ఎంపీవో కృష్ణమూర్తి తదితరులు ఉన్నారు.


ఉద్యోగార్థులకు సన్మానం

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 17: జిల్లాకేంద్రంలోని కుమరం భీంస్టడీ సర్కిల్‌లో శిక్షణపొంది ఉద్యోగాలు సాధించిన ఆరుగురిని మాజీఎమ్మెల్యే ఆత్రంసక్కు సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోటీ పరీక్షలు రాసి ఉద్యోగాలు సాధించడం సంతోషకరమన్నారు. కార్యక్రమంలో స్టడీ సర్కిల్ అధ్యక్షుడు రాము, కోశాధికారి ఇందురావు, ఊశన్న, రాజశేఖర్ పాల్గొన్నారు.

ప్లాస్టిక్ వాడకం తగ్గించాలి

కాగజ్‌నగర్ టౌన్, ఫిబ్రవరి 17: ప్లాస్టిక్ రహిత సమాజం కోసం ప్రతిఒక్కరూ కృషిచేయాలని ఇన్‌చార్జీ డీఈవో వెంకటేశ్వర స్వామి అన్నారు. శనివారం స్థానికంగా ఏర్పాటు చేసిన ప్లాస్టిక్.. ప్రత్యామ్నాయ మార్గాలు అనే అంశంపై విద్యార్థులతో నాటికను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్లాస్టిక్ వాడకం తగ్గించాలన్నారు. ప్లాస్టిక్‌తో క్యాన్సర్ వస్తుందన్నారు. జిల్లా సైన్స్‌అధికారి మధూకర్ మాట్లాడుతూ ప్లాస్టిక్ వాడకం తగ్గిస్తే పలు వ్యాధులు దరికి రావన్నారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో జాతీయ హరిత దళం రీజినల్ కోర్డినేటర్ విద్యసాగర్, యుఎస్ చారి, రాజ్‌కమలాకర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

ఇసుక ట్రాక్టర్‌ల పట్టివేత



పట్టుకున్న ఇసుక ట్రాక్టర్లు

లింగాపూర్, ఫిబ్రవరి 17: మండల కేంద్రంలో శనివారం ఉదయం ఎస్సై ప్రవీణ్ అక్రమంగా ఇసుకను 3ట్రాక్టర్‌లను పట్టుకున్నారు. పట్టుకున్న ట్రాక్టర్లను లింగాపూర్ తహసీల్దార్ ఎదుట బైండోవర్ చేశామని అన్నారు. దీంతో తహసీల్దార్ ఒక్కొక్క ట్రాక్టర్‌కు ఐదు వేలు మొత్తం రూ.15వేలు జరిమానా విధించామని తహసీల్దార్ రాజేంద్రప్రసాద్ వర్మ తెలిపారు.

నర్సరీ పనులను సక్రమంగా నిర్వహించాలి



నర్సరీని పరిశీలిస్తున్న ఎంపీడీవో రాజేందర్

దహెగాం, ఫిబ్రవరి 17: మండలంలోని కొంచవెల్లి, లగ్గాం, బామనగర్ గ్రామాల్లోని నర్సరీలను శనివారం ఎంపీడీవో రాజేందర్ పరిశీలించారు. నర్సరీలలోని పనులను సక్రమంగా నిర్వహించాలన్నారు. హరితహారం నర్సరీల్లో కలుపు మొక్కలను తొలగించాలన్నారు. అనంతరం ఒడ్డుగూడలో అంగన్‌వాడీకేంద్రాన్ని పరిశీలించి పౌష్టికా



డేంజర్

- జాతీయ రహదారిపై పెరుగుతున్న ప్రమాదాలు
- కనిపించని హెచ్చరిక బోర్డులు
- ఏడాదిలో 35 మంది మృత్యువాత
- చిన్నాభిన్నమవుతున్న కుటుంబాలు



ప్రమాదాలు జరుగుతున్న బెల్లంపల్లిలోని కన్నాల జాతీయ రహదారి పెట్రోలు బంక్ ప్రాంతం



కన్నాల జాతీయ రహదారి హనుమాన్ విగ్రహం వద్ద ప్రమాదాలు జరుగుతున్న ప్రాంతం

బెల్లంపల్లి, ఫిబ్రవరి 17: జిల్లాలోని 363 జాతీయ రహదారిపై ప్రమాదాలు పెరుగుతున్నాయి. ప్రమాదాల్లో పలువురు మృత్యువాత పడుతు న్నారు. వాహనదారులు నిబంధనలు పాటించకపోవడం, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించక పోవడంతో ప్రమాదాల్లో ప్రాణనష్టం ఎక్కువగా ఉంటుంది. జాతీయ రహదారి నాలుగు లైన్ల రోడ్లతో విశాలంగా ఉండడంతో వాహనాలు వేగంగా వస్తున్నాయి. యూటర్న్‌లు, ట్రాఫిక్ ఉన్న ప్రాంతాల్లో సూచిక బోర్డులు లేకపోవడం కూడా ప్రమాదాలకు కారణ మవుతోంది. అతి వేగంగా వాహనాలు నడపడం, మద్యం మత్తు కారణా లతో మరికొన్ని ప్రమాదాలు జరుగుతున్నాయి. ప్రమాదా ల్లో మృతి చెందిన వారి కుటుంబాలు చిన్నాభిన్న మవుతున్నాయి. జిల్లా వ్యాప్తంగా పోలీసులు రహదారి మాసోత్సవాలు నిర్వహిస్తున్న క్రమంలో సైతం వాహన దారుల్లో మార్పు రాకపోవడంతో ప్రమాదాలు జరుగుతూనే ఉన్నాయి.

ప్రమాదాలకు నిలయంగా మారిన రహదారి

జిల్లాలోని కన్నాల హనుమాన్ విగ్రహం వద్ద జాతీయ రహదారి విస్త రణలో చౌరస్తాగా ఏర్పాటుచేశారు. బెల్లంపల్లి బజార్ నుంచి జాతీయ రహదారిపైకి వెళ్లేందుకు, జాతీయ రహదారి నుంచి బెల్లంపల్లి బజార్ వైపు, తాండూర్ వైపు వెళ్తున్న క్రమంలో చౌరస్తా వద్ద ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. కన్నాల జాతీయ రహదారి పెట్రోలు బంకు ఎదుట ఓ వెంచర్ వైపు వెళ్ళేందుకు డివైడర్‌ను తొలగించారు. ప్రజాప్రతినిధుల ఒత్తిడితో డివైడర్ పగులగొట్టి యూటర్న్ లేకుండా వెంచర్ వైపు వాహనాలు వెళ్లేందుకు ఏర్పాటు చేయడంతో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయి.

ఈ ప్రాంతంలో ఇప్పటికీ ఆరు ప్రమాదాలు జరగగా ఐదుగురు మృతి చెందగా, మరో 10 మంది తీవ్ర గాయాల పాలయ్యారు. సోమగూడెం సమీపంలోని చర్చి ప్రాంతంలో డివైడర్, పాదచారులు రోడ్డు దాటేం దుకు ఏర్పాటు చేయకపోవడంతో ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. పశువులు రోడ్లపైకి వస్తుండడంతో ప్రమాదాలు చోటుచేసకుంటున్నాయి. మందమర్రిలో జాతీయ రహదారి విస్తరణలో భాగంగా ఫ్లై ఓవర్ బ్రిడ్జిని నిర్మిస్తున్నారు. శ్రీరాంపూర్ రహదారి పక్కన వ్యాపార సముదాయాలు, నివాస గృహాలు ఉండడం, వేగంగా వాహనాలు వెళ్తుండడంతో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయి. ఎక్కువగా ప్రమాదాలు చోటు చేసుకుంటున్న ప్రాంతాలను బ్లాక్‌స్పాట్‌లుగా గుర్తించి సూచిక బోర్డులను ఏర్పాటు చేయాలని పలువురు పేర్కొంటున్నారు.

ఏడాదిలో 35 మంది మృత్యువాత

ఇటీవల జిల్లాలో 363 జాతీయ రహదారి పనులు దాదాపు పూర్తయ్యాయి. జాతీయ రహదారి విశాలంగా ఉండడంతో వాహనదారులు అతి వేగంగా ప్రయాణిస్తున్నారు. జిల్లాలో శ్రీరాంపూర్ నుంచి రేపల్లెవాడ వరకు 43 కిలోమీటర్లు ఇటీవల నిర్మించారు. ఇటీవల జిల్లాలో జరిగిన ప్రమాదాల్లో వాహనాలను వెనుకవైపు నుంచి ఢీకొనడం, రోడ్డు దాటుతుండగా వాహనం ఢీకొన్న సంఘటనలు చోటుచేసుకున్నాయి. జిల్లాలో 2023 జనవరి నుంచి ఇప్పటి వరకు జాతీయ రహదారిపై 80 ప్రమా దాలు చోటుచేసుకున్నాయి. ఈ ప్రమాదాల్లో 35 మంది మృత్యువాత పడగా, 43 మందికి తీవ్ర గాయాలయ్యాయి.



జిల్లాలోని 363 జాతీయ రహదారి

వాహనదారుల నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు: బన్సీలాల్, శ్రీరాంపూర్ సీఐ



వాహనదారుల నిర్లక్ష్యంతోనే రోడ్డు ప్రమాదాలు చోటు చేసు కుంటున్నాయి. పోలీసులు వాహనదారులకు అవగాహన కల్పిస్తున్నప్పటికీ నిర్లక్ష్యంగా వ్యవ హరిస్తున్నారు. జాతీయ రహదారి విశాలంగా ఉందని అతి వేగంతో వెళితే వాహనాలు కంట్రోల్ కాక ప్రమాదాలు చోటు చేసు కుంటున్నా యి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు రోడ్డు ప్రమాదాలు జరిగిన సమయంలో తలకు తీవ్ర గాయాలై మృత్యువాత పడుతున్నారు. హెల్మెట్ ధరిస్తే ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయం నుంచి తప్పించుకోవచ్చు. జిల్లా పోలీసు అధికారుల సూచన మేరకు రోడ్డు ప్రమాదాల నివారణకు వాహనాల తనిఖీలు, డ్రంకెన్‌డ్రైవ్‌లు నిర్వహిం చడంతోపాటు వాహన దారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తున్నాం.

నకిలీ విత్తనాలపై ప్రత్యేక నిఘా



సిబ్బందితో మాట్లాడుతున్న ఏసీపీ రవి కుమార్

భీమిని, ఫిబ్రవరి 17: నకిలీ విత్తనాలు విక్రయిస్తే ఎంతటి వారినైనా ఉపేక్షించేది లేదని వాటిపై ప్రత్యేక నిఘా పెడుతామని బెల్లంపల్లి ఏసీపీ రవికుమార్ అన్నారు. శనివారం పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసి పరిసరాలను పరిశీలించారు.ఏస్ అములు తీరును గమనించారు. రికార్డుల నిర్వహణ, సిబ్బంది నిర్వహిస్తున్న విధులు, నమోదైన కేసుల వివరాలు పరిశీలించారు. పెండింగ్ కేసులను త్వరగా పూర్తి చేయాలన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రణాళికలతో పకడ్బందీగా విధులు నిర్వహించాలన్నారు. గుడుంబా, గంజాయి, నకిలీ పత్తి విత్తనాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలన్నారు. సీఐ శ్రీనివాస రావు, ఎస్సై ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ ఓదెలు, రైటర్ రాజ్ కుమార్ సిబ్బంది ఉన్నారు.

పోలీస్ స్టేషన్ తనిఖీ చేసిన ఏసీపీ

నెన్నెల: ఏసీపీ రవికుమార్ నెన్నెల పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేశారు. రికార్డులు, పెండింగ్ ఫైళ్లను పరిశీలించారు. సిబ్బంది వివరాలు, కేసుల నమోదుపై ఎస్సై శ్యామ్‌పటేల్‌ను అడిగి తెలుసుకున్నారు. సిబ్బందికి సలహాలు, సూచనలు ఇచ్చారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను ప్రశాంతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలన్నారు. ఫిర్యాదుల కోసం వచ్చే వారితో మర్యాదపూర్వకంగా మెదలాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. బెల్లంపల్లి రూరల్, తాండూరు సీఐలు అఫ్జలుద్దీన్, శ్రీనివాసరావు ఉన్నారు.

పర్యావరణహితంతోనే సురక్షితం



నమూనా జడ్పీ సమావేశంలో విద్యార్థులు

కోటపల్లి, ఫిబ్రవరి 17: జిల్లా విద్యాశాఖ ఆదేశాలతో శనివారం పారుపెల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పర్యావరణ రహిత జాతర సురక్షితమంటూ మేడారం జాతరపై నమూనా జెడ్పీసమావేశం నిర్వహించారు. సమ్మక్క సారలమ్మజాతరలో పర్యావరణ రక్షణ, కాలుష్యం,ప్రజారోగ్యం, చెత్త నిర్వహణ, విచ్చలవిడి జంతుబలి తదితర అంశాలపై విద్యార్థులే జిల్లా అధికారులుగా, అధికార ప్రతిపక్ష పార్టీ నాయకులుగా, మీడియా ప్రతినిధులుగా విభిన్న వేషధారణలతో నిర్వహించిన సమావేశం ఆకట్టుకుంది. జాతరకు వెళ్లే వారు బట్ట సంచులు తీసుకువెళ్లాలని, నీరు, ఇతర వనరులను పొదుపుగా వాడుకోవాలని, జంపన్నవాగు కలుషితం చేయవద్దని ప్రతిజ్ఞ చేశారు. సభలో సందేశాలను చర్చిస్తూ తీర్మానాలు చేసి రాష్ట్ర కాలుష్య నివారణ మండలికి నివేదికలు పంపారు. గుండేటి యోగేశ్వర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలి



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య

ఏసీసీ, ఫిబ్రవరి 17: మంచిర్యాల పట్టణ ప్రజలు పెండింగ్ పన్ను బకాయిలను సకాలంలో చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య అన్నారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మున్సిపాలిటీ పరిధిలో ఆస్తి పన్ను రూ.11 కోట్లు, ట్రేడ్ లైసెన్స్‌ల పన్నుల రూ.2.50 కోట్లు, షాపింగ్ కాంప్లెక్స్‌ల కిరాయి బకాయిలు రూ.2.12 కోట్ల బకాయిలు రావాల్సి ఉందన్నారు. ప్రజలు, వ్యాపారులు పన్నులు, అద్దె బకాయిలు సకాలంలో చెల్లించాలని కోరారు. వైస్ చైర్మన్ ఉప్పలయ్య, కౌన్సిలర్లు బానేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

మహాసభల కరపత్రాల విడుదల

బెల్లంపల్లి, ఫిబ్రవరి 17: సీపీఐఎంఎల్, ఆర్ఐ, మాస్‌లైన్ మూడు విప్లవ పార్టీల ఐక్యత మహాసభల కరపత్రాలను శనివారం కాంట్రాక్టర్ బస్తీ, పాలిటెక్నిక్ బస్తీల్లో విడుదల చేశారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర కార్యదర్శి గడ్డం సదానందం, జిల్లా మహిళ నాయకురాల్లు రాజేశ్వరి, స్వప్నలు మాట్లాడుతూ మార్చి 3, 4, 5 తేదీల్లో ఖమ్మంలో జరిగే ఐక్యత మహాసభలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

కాసిపేట, ఫిబ్రవరి 17: మండలంలోని కొండాపూర్ యాప వద్ద రూ.5 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులను శనివారం కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మండలానికి ఎన్ఆర్ఈజీఎస్ ద్వారా రూ.1.20 కోట్ల నిధులు అంతర్గత రహదారుల నిర్మాణానికి మంజూరయ్యాయని తెలిపారు. అన్ని గ్రామాల్లో రోడ్లను వేయడం జరుగుతుందన్నారు. మాజీ సర్పంచులు ఉత్తూరి సత్తయ్య, అప్పని ప్రభాకర్, శ్రీనివాస్, సింగిల్ విండో మాజీ చైర్మన్ పుస్కూరి వంశీకృష్ణరావు, కాంగ్రెస్ నాయకులు చారి, భుక్య రవి, మహంకాళి, రమేష్, స్వామి పాల్గొన్నారు.

ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి

దండెపల్లి, ఫిబ్రవరి 17: పదేళ్ళుగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ, ఉద్యోగుల సమస్యలను లోక్‌సభ ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే పరిష్కరించాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీజీయూఎస్) జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు భూక్యా రూప్లానాయక్, బనావత్ ప్రకాష్ కోరారు. శనివారం వారు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడారు. ఉద్యోగుల డీఏ ఒకే విడతలో చెల్లిస్తామని, పీఆర్సీ ఇస్తామని ప్రభుత్వం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ఎన్నికల కోడ్ వచ్చే అవకాశం ఉన్నందున, సమస్యల పరిష్కారం మరింత జాప్యం జరుగుతుందన్నారు. కోడ్ రాక ముందే పనులు జరిగేలా చూడాలని వారు కోరారు.

బీజేపీ జాతీయ కౌన్సిల్ సమావేశంలో రఘునాథ్



ఏసీసీ, ఫిబ్రవరి 17: ఢిల్లీలో ప్రధాని నరేంద్రమోదీ, బీజేపీ జాతీయ అధ్యక్షుడు నడ్డా ఆధ్వర్యంలో నిర్వహించిన జాతీయ కౌన్సిల్ సమావేశంలో మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు వెరబెల్లి రఘునాథ్ శనివారం పాల్గొన్నారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ అనుసరించాల్సిన వ్యూహాలు, విధి విధానాలపై సమావేశంలో దిశా నిర్దేశం చేశారని తెలిపారు.

28 నుంచి ఇంటర్మీడియట్ పరీక్షలు

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 17: ఈ నెల 28వ తేదీ నుంచి మార్చి 16 వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు జరుగుతాయని జిల్లా ఇంటర్మీడియట్ అధికారి శైలజ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంటర్ ప్రథమ సం వత్సరం విద్యార్థులకు ఈనెల 28, మార్చి 1, 4, 6, 11, 13, 15, 18 తేదీల్లో, ద్వితీయ సంవత్సరం ఈ నెల 29, మార్చి 2, 5, 7, 12, 14, 16, 19తేదీల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు.

బదిలీపై వెళుతూ ఇళ్ల నిర్మాణాలకు అనుమతులు

- రాత్రికి రాత్రే చేతులు మారిన లక్షల రూపాయలు
- నస్పూర్ మున్సిపాలిటీలో కమిషనర్ ఇష్టారాజ్యం

మంచిర్యాల, ఫిబ్రవరి 17 (ఆంధ్రజ్యోతి): ఆయన నస్పూర్ మున్సిపల్ కమిషనర్. అనారోగ్య కారణంగా ఈ నెల 5 నుంచి 14వ తేదీ వరకు మెడికల్ లీవు పెట్టారు. అనంతరం రాష్ట్రవ్యాప్త బదిలీల్లో భాగంగా 14వ తేదీన రిలీవ్ అయి 15న చేర్యాల మున్సిపల్ కమిషనర్‌గా బాధ్యతలు స్వీకరించారు. ఇదిలా ఉండగా ఆయన 14వ తేదీన తొమ్మిది ఇళ్లకు నిర్మాణ అనుమతులు జారీ చేశారు. ఆ రోజున మెడికల్ లీవులో ఉండి, హడావుడిగా విధుల్లో చేరడమేగాక, అదే రోజు రిలీవ్ కూడా అయ్యారు. అయినా ఇంటి నిర్మాణ అనుమతులు జారీ చేయడం విమర్శలకు దారి తీస్తోంది.



అసైన్డ్ భూమిలో నిర్మాణ అనుమతులు

అధికారులు బదిలీ అయినప్పుడు పెండింగు పనులు హడావుడిగా పూర్తి చేయడం అక్కడక్కడ జరుగుతూనే ఉంటుంది. అయితే విధుల్లో నుంచి రిలీవ్ అయిన అధికారి నిర్మాణ అనుమతులు జారీ చేయడం సంచలనంగా మారింది. అదికూడా ఓ అసైన్డ్ భూమిలో కొనుగోలు చేసిన ప్లాటుకు సదరు కమిషనర్ ఇంటి నిర్మాణ అనుమతులు మంజూరు చేయడం గమనార్హం. నస్పూర్ మున్సిపాలిటీ పరిధిలోని సర్వే నెంబరు 42లో అసైన్డ్ భూమి ఉంది. అందులో అక్రమంగా కొందరు ప్లాట్లు విక్రయించారు. ప్రభుత్వ, అసైన్డ్ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు చేపట్టరాదనే నిబంధనలున్నాయి. అయినా అసైన్డ్ భూమిలో కొనుగోలు చేసిన ప్లాటుకు కమిషనర్ అనుమతుల కోసం టీఎస్ బీపాస్‌కు పంపగా హైద్రాబాద్‌లోని తిరుమలగిరికి చెందిన జి లలిత, జి శ్రీనివాస్ పేరిట ప్లాట్ నెంబర్ 126లోని 146.31 చదరపు గజాలకు ఆర్డర్ నెంబర్ 364103/ఎస్ఏఎస్‌పీ/0027/2024 ద్వారా రెండంతస్తులకు అనుమతులు మంజూరయ్యాయి.

కమీషన్ల కోసం కక్కుర్తి

మున్సిపాలిటీలో ఒకే రోజు అర్ధరాత్రి ఏకంగా తొమ్మిది నిర్మాణాలకు అనుమతులు జారీ కావడం గమనార్హం. ఈ తతంగం వెనుక లక్షల రూపాయ లు చేతులు మారినట్లు తెలుస్తోంది. మెడికల్ లీవు లో ఉన్న అధికారికి బదిలీ అయిన స్థానంలో వెం టనే చేరాలని ఈ నెల 13న ఆదేశాలు జారీ అయ్యా యి. దీంతో 14న ఉదయం విధుల్లో చేరిన ఆయన తిరిగి మధ్యాహ్నం రిలీవ్ అయ్యారు. అయినా ఇళ్ల అనుమతులు జారీ చేశారు. అదికూడా కార్యాలయ సమయం ముగిసిన తరువాత అనుమతులు ఇవ్వ డం కొసమెరుపు. నిబంధనలు తుంగలో తొక్కడమే గాకుండా అసైన్డ్‌లోని ప్లాటుకు కూడా అనుమతులు జారీ చేయడంపై ఉన్నతాధికారులు ఎలా స్పందిస్తారో వేచి చూడాలి.

అదే రోజు విధుల్లో చేరా

మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్

ఈ నెల 14 వరకు మెడికల్ లీవు పెట్టడం వాస్త వమే. అయితే బదిలీ ఆర్డర్ రావడంతో 14వ తేదీన తిరిగి విధుల్లో చేరా. ఇళ్ల నిర్మాణ అనుమతులు జారీ చేసిన రోజు అధికారికంగా విధుల్లో ఉన్నా. తిరిగి 15న చేర్యాల కమిషనర్‌గా విధుల్లో చేరాను. సర్వే నెంబరు 42లోని ప్లాటుకు రిజిస్ట్రేషన్ డాక్యు మెంట్ ఉన్నందునే నిర్మాణ అనుమతులు జారీ చేశా. కొందరు గిట్టని వాళ్లు చేస్తున్న దుష్ప్రచారమే తప్ప ఇళ్ల నిర్మాణ అనుమతుల్లో అక్రమాలు జరిగాయనడంలో వాస్తవం లేదు.

తక్షణ చర్యలు చేపట్టాలి....

నయీంపాషా, అమ్ఆద్మీ పార్టీ నాయకుడు

మెడికల్ లీవులో ఉండి, మరో చోటికి బదిలీ అయిన మున్సిపల్ కమిషనర్ తన్నీరు రమేష్ అక్రమంగా ఇళ్ల నిర్మాణ అనుమతులు జారీ చేసినందున ఉన్నతాధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలి. ఈ విషయమై జిల్లా ఉన్నతాధికా రులు పూర్తిసాయిలో విచారణ జరిపి నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టాలి.

కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం



మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోతిలాల్

కన్నెపల్లి, ఫిబ్రవరి 17: వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ ఆఫ్ సఖి సౌజన్యంతో ఏర్పాటు చేసిన కుట్టు శిక్షణ కేంద్రాన్ని, అక్షరాస్యత కేంద్రాలను మండల కేంద్రంలో శనివారం అదనపు కలెక్టర్ మోతిలాల్ ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ మహిళలు చదువు నేర్చుకున్నప్పుడే సమాజంలో మహిళ సాధికారత సాధ్యమవుతుందన్నారు. కుట్టు శిక్షణ ద్వారా మహిళలు ఉపాధి పొందవచ్చని తెలిపారు. అక్షరాస్యులు నిరక్షరాస్యులకు అక్షరాలు నేర్పించాలని సూచించారు. కన్నెపల్లి గ్రామా న్ని వంద శాతం అక్షరాస్యత గ్రామంగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలన్నారు. జిల్లా వయోజన విద్యాధికారి పురుషోత్తంనాయక్, మంచిర్యాల సఖి లయన్స్‌క్లబ్ అధ్యక్షురాలు బండ శాంకరి, ప్రధానోపాధ్యాయుడు రమేష్, శారద, జెడ్పీటీసీ సత్యనారాయణ, ఆర్ఐ కిషన్‌రావు, డిప్యూటి తహసీల్దార్ గోవర్ధన్, డీఆర్‌పీలు వెంకటేశ్వర్లు, ఎర్ర సువర్ణ, అశోక్‌రావు, ఎంపీటీసీ భారతి, రమేష్, మహిళలు పాల్గొన్నారు.

బదిలీపై వెళ్తున్న అధికారులకు సన్మానం

హాజీపూర్, ఫిబ్రవరి 17: వేంపల్లిలోని జిల్లా రవాణా శాఖ అధికారి కార్యాలయంలో విధులు నిర్వహించి బదిలీపై వెళ్తున్న అధికారులకు, విధుల్లో చేరిన అధికారులను శనివారం కార్యాలయం సిబ్బంది ఘనంగా సన్మానించారు. మంచిర్యాల ఆర్టీవో కిష్టయ్య హైద్రాబాద్ ఈస్ట్‌జోన్ మలక్‌పేటకు బదిలీ కాగా ఎంవీఐ వివేకానందరెడ్డి నిజామాబాద్‌కు, ఎంవీఐ రాహుల్‌కుమార్ నిజామాబాద్‌కు, ఎంవీఐ యోగేశ్వర్‌సింగ్ ఖమ్మంకు, ఏఎంవీఐ కె. శ్రీనివాస్ కామారెడ్డికి, ఏఎంవీఐ శ్రీకాంత్ నిజామాబాద్‌కు బదిలీ కాగా వీరిని ఘనంగా సన్మానించారు. అలాగే మంచిర్యాల జిల్లాకు బదిలీపై వచ్చిన ఎంవీఐలు సంతోష్‌కుమార్, కిశోర్ చంద్రరెడ్డి, రంజిత్‌రెడ్డిలను, ఏఎంవీఐలు ప్రత్యూష, ఖాసీంలను ఘనంగా శాలువాలతో సన్మానించారు.

దండేపల్లి ఎస్ఐ సస్పెన్షన్

ఏసీసీ, ఫిబ్రవరి 17: దండేపల్లి పోలీస్‌స్టేషన్‌లో ఎస్ఐగా విధులు నిర్వహిస్తున్న కళ్యాణం నరేష్‌ను సస్పెండ్ చేస్తూ కాళేశ్వరం జోన్ 1 ఐజీ తరుణ్‌జోషి శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. పదవీ దుర్వినియోగం చేసి అవినీతికి పాల్పడ్డాడనే ఆరోపణలపై నరేష్‌ను సస్పెండ్ చేసినట్లు పోలీసు వర్గాలు వెల్లడించాయి. నాలుగు రోజుల క్రితం నరేష్ కన్నెపల్లి పోలీస్‌స్టేషన్ నుంచి దండేపల్లికి బదిలీఅయ్యారు. కన్నెపల్లి ఎస్ఐగా ఉన్న సమయంలో అధికార దుర్వినియోగానికి పాల్పడ్డాడని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ప్రాథమిక విచారణలో దోషిగా తేలడంతో చర్యలు తీసుకున్నారు.

ఎంపీడీవోకు సన్మానం

లక్షెట్టిపేటరూరల్, ఫిబ్రవరి17: లక్షెట్టిపేట ఎంపీడీవో నాగేశ్వర్ రెడ్డి ఆదిలాబాద్‌కు బదిలీ కాగా శనివారం ఎంపీఈవో కార్యాలయంలో ఎంపీపీ అన్నం మంగచిన్నయ్య సన్మానించారు. సూపరింటెండెంట్ దేవేందర్‌రావు, వైస్ ఎంపీపీ దేవేందర్‌రెడ్డి, ఎంపీవో వెంకటరమణ, పాల్గొన్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదినం



మంచిర్యాల ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, మాజీ ఎమ్మెల్యే చిన్నయ్యకు కేక్ తినిపిస్తున్న నాయకులు

ఏసీసీ, ఫిబ్రవరి 17: మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే నడిపెల్లి దివాకర్‌రావు నివాసం వద్ద కేక్ కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దశాబ్దాల కల అయిన స్వరాష్ట్రాన్ని సాకారం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి చేసిన ఘనత కేసీఆర్‌దేనని తెలిపారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బెల్లంపల్లి: మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జన్మదిన వేడుకలను మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. కేక్ కట్ చేసి నాయకులకు తినిపించారు. దుర్గం చిన్నయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధన కోసం కృషి చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని పేర్కొన్నారు. అనం తరం ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. నాయ కులు లక్ష్మణ్, నూనేటి సత్యనారాయణ, వేణు, గోమాసశ్రీనివాస్, సుభాష్, రేవెల్లి విజయ్ పాల్గొన్నారు.

మందమర్రి టౌన్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు అన్ని గనులు, డిపార్టుమెంట్ల వద్ద ఘనంగా నిర్వహించారు. నాయకులు బెల్లం అశోక్, సారయ్యలు మాట్లాడుతూ ఆయన చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్రం లభించిందని పేర్కొన్నారు. కేసీఆర్ జన్మదిన వేడుకలను పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. జడ్పీటీసీ రవి, రాజశేఖర్, బెల్లం అశోక్‌లు కేక్ కట్ చేశారు. నాయకులు మద్ది శంకర్, ముస్తాఫా, వేల్పుల కిరణ్, నర్సింహులు, ముస్తఫా, పాల్గొన్నారు.

హాజీపూర్: కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మొగిలి శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. రాష్ట్రాన్ని అగ్రపథంలో నిలిపిన సీఎం కేసీఆర్ అన్నారు. మాజీ వైస్ ఎంపీపీ మందపల్లి శ్రీనివాస్, ఎంపీటీసీ జాడి వెంకటేష్, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు నయీంపాషా, మాజీ సర్పంచులు మహేందర్, జాడి సత్యం, నాయకులు రమేష్, తిరుమల వంశీ, బుచ్చయ్య, సత్యనారాయణరావు, బేర పోచయ్యరవి పాల్గొన్నారు.

దండెపల్లి: కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మేదరిపేటలో కేక్ కట్ చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు చుంచు శ్రీనివాస్ మాట్లాడుతూ కేసీఆర్ తెలంగాణ ప్రజలకు ఎంతో సేవా చేసి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు.పీఏసీఎస్ చైర్మన్ కాసనగొట్టు లింగన్న, వైస్ చైర్మన్ అనీల్, నాయకులు బండారి మల్లేష్, రాజన్న, బొలిషెట్టి లింగన్న, రమేష్, సత్యం, స్వామి పాల్గొన్నారు.

రామకృష్ణాపూర్: క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ కౌన్సిలర్ పోగుల మల్లయ్య ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి టపాసులు కాల్చి వేడుకలు జరిపారు. ముఖ్య అతిథిగా డా.రాజారమేష్ కేక్ కట్ చేశారు. పట్టణ అధ్యక్షుడు సుదర్శన్ గౌడ్, కౌన్సిలర్లు జాడి శ్రీనివాస్, పోగుల మల్లయ్య, పారిపెల్లి తిరుపతి, అలుగుల శ్రీలత సత్తయ్య, ఓదెలు, జిలకర మహేష్, గడ్డం సంపత్, విజయరాజు, మూర్తి, కోఆప్షన్ మెంబర్ కుమార్, గోపతి రాజ్యం, లక్ష్మీకాంత్, శేఖర్, శివ, కారుణాకర్, మహేందర్ పాల్గొన్నారు.

చెన్నూరు: చెన్నూరు పట్టణం, మండలంలో మాజీ సీఎం కేసీఆర్ జన్మదిన వేడుకలను బీఆర్ఎస్ నాయకులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. మండల అధ్యక్షుడు మల్లెల దామోదర్‌రెడ్డి, మాజీ సర్పంచులు, ఎంపీటీసీలు, కౌన్సిలర్లు, పాల్గొన్నారు. మున్సిపల్ వైస్ చైర్మన్ నవాజుద్దీన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు పండ్లు పంపిణీ చేశారు. జన్నాథ స్వామి ఆలయంలో కేసీఆర్ పేరిట ప్రత్యేక పూజలు చేసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచి పెట్టారు.

తాండూర్: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదినవేడుకలను ఐబీ కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు నిర్వహించారు. కేక్ కట్ చేశారు. ఎంపీపీ ప్రణయ్‌కుమార్,జెడ్పీటీసీ బానయ్య, మండల అధ్యక్షుడు సుబ్బు దత్తుమూర్తి, నారాయణ, ఎంపీటీసీ శంకర్, నాయకులు పాల్గొన్నారు.

కాసిపేట: కేసీఆర్ జన్మదిన వేడుకలను దేవాపూర్, కాసిపేటల్లో ఘనంగా నిర్వహించారు. రాష్ట్రాన్ని కేసీఆర్ సీఎంగా అన్ని విధాలుగా అభివృద్ధి చేశారన్నారు. బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రమణరెడ్డి, శ్రీనివాస్, మల్లేష్, తిరుపతిరెడ్డి, అనిల్ పాల్గొన్నారు.

భీమారం: మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించారు. బీఆర్ఎస్ నాయకులు కేక్ కట్ చేశారు. మండల అధ్యక్షుడు రాజ్‌కుమార్, మాజీ సర్పంచులు రాంరెడ్డి, భాస్కర్‌రెడ్డి, తిరుపతి, ఎంపీటీసీలు సమ్మయ్య పాల్గొన్నారు.